నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,10 జనవరి 2026
8 పేజీలు




## ప్రజలకు - ప్రభుత్వానికి
# సమాచారశాఖ వారధి

- సంక్షమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**ముసునూరు,మేజర్‌న్యూస్ :** పేద ప్రజల సంక్షమం కోసం రాష్ట్ర ప్రభుత్వంఅమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలలోనికి తీసుకువెళ్లాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసుపార్థసారధి చెప్పారు. ముసునూరు ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం సందర్భంగా సమాచారశాఖ రాష్ట్ర కార్యాలయం ఏలూరు జిల్లా కార్యాలయంనకు అందించిన వీడియో కెమెరాను సమాచారశాఖసిబ్బందికి మంత్రి అందించారు. ఈసందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి సమాచారశాఖ వారధి లాంటిదన్నారు. ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలను ప్రజలవద్దకు తీసుకు వెళ్లడం, వాటిపై ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియ జేయడం సమాచార శాఖవిధి అన్నారు. సమాచారశాఖను మరింత పటిష్టం చేస్తామన్నారు.

ప్రభుత్వం అమలు చేసే ప్రతీ పథకాన్ని అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ సంక్షమ పథకాలకు విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. డివిజినల్ పౌర సంబంధాధికారి సిహెచ్. దుర్గాప్రసాద్, సిబ్బంది గంగాధర్, ప్రభృతులు పాల్గొన్నారు.

## సంక్షేమ - అభివృద్ధి అవకాశాలను
# ఎస్‌సిలు వినియోగించుకోవాలి

- ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ చట్టం తమ రక్షణకే గాని,అమాయకులను శిక్షించాడానికి కాదు
- ఏలూరు జిల్లాలో ఫిర్యాదులు తక్కువ - జిల్లా కలెక్టర్‌ను అభినందించిన కమిషన్ చైర్మన్






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలో వివిధ శాఖలుద్వారా షెడ్యూల్డ్ కులాలవారికి అమలు చేస్తున్న సబ్సిడీ బ్యాంకు ఋణాలు, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రగతిపై,గృహనిర్మాణం, పరిశ్రమలు విద్య, వైద్య ఆరోగ్యం, రోడ్లు భవనాలు, పోలీసు, సాంఘిక సంక్షమం, గ్రామీణఅభివృద్ధి, తదితర కార్యక్రమాలు శాఖలు వారీగా మండలాలు వారీగా ఏపి యస్సి కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ సుదీర్ఘంగా సమీక్షంచారు. ఈసమావేశానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఏపిఎస్సీకమిషన్‌కార్యదర్శి చిన్న రాముడు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లారెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా షెడ్యుల్డ్ కులాల కమీషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏజిల్లాకు వెళ్ళినా ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదులు పరిష్కారంలో ఏలూరు జిల్లా ముందు ఉందని ఈ సందర్భంగా జిల్లాకలెక్టరు కె.వెట్రిసెల్వికి అభినందలు తెలుపుతున్నామని అన్నారు. ఎస్సీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి

- తరువాయి 2లో..

## ఆలయ అభివృద్ధికి పాలకవర్గం
# కృషి చెయ్యాలి

- డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు



**ఉండి,మేజర్‌న్యూస్:** ఆలయ చరిత్రను కాపాడుతూ భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ ఆలయ అభివృద్ధికి పాలకవర్గం కమిటీ చైర్మన్లు కృషి చేయాలని డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం ఉండి మండలం చెరుకువాడ గ్రామంలోని 400 సంవత్సరాలు చరిత్ర కలిగి ఇటీవల పునర్నిర్మించిన శ్రీ చెన్న మల్లేశ్వర స్వామి ఆలయం,శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా దండు రామకృష్ణ పల్లాల రాజు,పడమటి త్రిమూర్తులు,ఆలయ కమిటీ ధర్మకర్తలచే కార్యనిర్వాహక అధికారి ఎం.శరణ్య

- తరువాయి 2లో..

## నూరు శాతం వ్యవసాయ,
# అనుబంధ రంగాల రుణ లక్ష్యాలు

పూర్తి చేయాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్,ఎంపి,ఎమ్మెల్యేలు సూచనలు






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా వార్షికరుణ ప్రణాలికలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను నూరు శాతం సాధించి జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి 3 స్థానాలలో నిలపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను,బ్యాంకర్లను కోరారు.స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (బ్యాంకర్స్) సమావేశంలో ఎంపి పుట్టా మహేష్ కుమార్‌తో కలిసి బ్యాంకర్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యలను కలెక్టర్ సమీక్షంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ2025-26 జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో ప్రాధాన్యతరంగాలైన వ్యవసాయ, అనుబంధ రంగాలకు 17వేల 431 కోట్లరూపాయలురుణాలులక్ష్యంకాగా, సెప్టెంబర్ నాటికి 64.66 శాతం మేర 8 వేల 952 కోట్ల రూపాయలు అందించారని, ఫిబ్రవరి నాటికి నూరుశాతం లక్ష్యలను సాధించేదిశగా కృషి చేయాలన్నారు.జిల్లాలోని 15 వేల 535 స్వయం సహాయక సంఘాలకు 1421.17 కోట్ల రూపాయల రుణాల లక్ష్యనికి గాను 13 వేల 562 సంఘాలకు 1233.67 కోట్ల రూపాయలు రుణాలుగా అందించారన్నారు.ఎంపి మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు,యువత స్వయం ఉపాధికి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎంఎస్‌ఎంఈ యూనిట్లు ఏర్పాటు,వీధి వ్యాపారులకు, స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందించడం వంటిఎన్నోకార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, వీటిని సంబంధిత వర్గాలలో మరింత ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేందుకు నియోజక వర్గ స్థాయిలో అధికారులు, బ్యాంకర్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో 64వేల మందికి పైగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు

- తరువాయి 2లో..

## అధికారుల ఆదేశాలు
# అమలయ్యేనా ?

- గెలుపు ఎవరిది ? - అటు అధికారులు
- ఇటు పందెం రాయుళ్లు !
- ఇంతకీ కోడి పందాలు నిలుపుదల చేస్తారా ?



**చాట్రాయి,మేజర్‌న్యూస్:** సంక్రాంతిపండగ సమీపిస్తుందన గానే కోడి పందాలు పేకాటలు నిర్వహించకూడదని అటు రెవెన్యూ ఇటు పోలీసు అధికారులు ఆదేశాలు జారీ చేస్తారు. కానీఅధికారుల ఆదేశాలు ఆ 3రోజులు మాత్రం బుట్టదాకలైయథావిధిగా కోడిపందాలు నిర్వహించటం మనం చూస్తూనే ఉంటాం. అదేవిధంగా చాట్రాయి మండలంలో బుధవారం రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రత్యేక బృందాలుగా కమిటీలనుఏర్పాటుచేసి కోడిపందాలను నివారించడానికి చర్యలు చేపట్టాలని కింద స్థాయి అధికారులకు సైతం ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో అవగాహన పెంచడం కోసం తహసిల్దార్ బద్రు,ఈవోఆర్‌డి విజయ లక్ష్మి, ఏఎస్‌ఐ గఫార్,ఉపతహసిల్దార్

- తరువాయి 2లో..

# అధికారుల ఆదేశాలు అమలయ్యేనా ?

**మొదటిపేజి తరువాయి**

ఈశ్వరరావు ర్యాలీలు సైతం నిర్వహించారు. అయితే ఇవన్నీ కూడా తూతూమంత్రంగానే సాగాయని, అధికారులకు కోడి పందాలు ఎక్కడ వేస్తారో, కోడి పందాలు నిర్వాహకులు తెలిసినప్పటికీ, పందెం బరుల వద్ద గాని, పందెం రాయులకు కానీకఠిన ఆదేశాలు ఉండవని చూసీ చూడనట్లే వ్యవహరిస్తారని పలువురు పేర్కొంటున్నారు. పోలీస్.... ఈ పేరు వినగానే మామూలు రోజుల్లో సామాన్యుల నుంచి అమాత్యుల వరకు కూడా గజగజ వణుకుతూ ఉంటారు. సంక్రాంతి పండగ వచ్చిందంటే మాత్రం ప్రతి జూదగాడు పవర్‌ను, పండగను అడ్డం పెట్టుకుని సంబరాల సరదా పేరిట కోడి పందాలు, పేకాటలు పరదాల చాటున నిర్వహిస్తూ ఉంటారు. ప్రతి ఏడాది కోడిపందాలు వేస్తే అధికారులు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేస్తారు. కానీ పందెం రాయుళ్లు, పండగ మూడు రోజులు అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా కోడిపందాలకు మాత్రం అడ్డు చెప్పకుండా అధికారులకు లోపాయికారిగా ఆదేశాలు జారీ చేస్తారు. మామూలు రోజుల్లో ఎలా ఉన్ననూ ఆ పండుగ మూడు రోజులు మాత్రం పందెం రాయుళ్లు పోలీసు వారిపై పై చేయి సాధిస్తారు.

**- పూర్వకాలం నుంచి వస్తున్న సాంప్రదాయమే -**సాంప్రదాయ బద్ధంగా నాటి పలనాటి పౌరుషానికి పందాలకు ఉన్న అవినాభావ సంబంధం, పల్నాటి యుద్ధంలో నారీమణి జిత్తులు మారి నాగమ్మ కోడిపందాలను ఆసరాగా చేసుకుని బ్రహ్మనాయుడుని ఓడించినట్లు చరిత్ర చెబుతుంది. మహాభారతంలో ధర్మరాజు వంటివాడు జూదంలో రాజ్యాన్ని, కుటుంబాన్ని సైతం ఓటమి పొందిన అంశాలు మనకు సాక్షులుగా మిగులుతున్నాయి.

**సరదా పేరిట జూదం... అది సంక్రాంతి సంబరం-** సంక్రాంతి సంబరాల సరదా పేరిట నిర్వహించే కోడిపందాలు, జూదం ప్రస్తుతం ఆర్థికంగా నష్టపోయి వేలాది కుటుంబాలను రోడ్డున పడవేస్తుంది. మామూలు రోజుల్లో ఎలా ఉన్నా సంక్రాంతి పండుగ సమయంలో మాత్రం ఈ పందాల సందడి పరాకాష్టకు చేరుతుంది. పోలీసు వారు అందుబాటులో ఉండరనే ధైర్యంతో పలు పందెం బరులలో ఓటమిపాలైన వారు గలాటా సృష్టిస్తూ ఉంటారు. కోట్లాది రూపాయలు చేతులు మారే సరదా పేరిట జరిగే జూదమే సంక్రాంతి సంబరంగా చెప్పుకోవచ్చు.

కోర్టు ఆదేశాలు ఎన్ని ఉన్నా, ఎలా ఉన్నా ఏడాదికోసారి సంక్రాంతి పండగ సమయంలో మాత్రం ఉభయగోదావరి జిల్లాలతో పాటు కృష్ణాజిల్లా కొన్ని ప్రాంతాలలో సంక్రాంతి సమయంలో కోడిపందాలు నిలుపుదల చేయడం అసాధ్యం అనే చెప్పాలి. ఇప్పటికే ప్రతి మండలంలో సాధారణ బరులు సిద్ధం చేయగా, ఎమ్మెల్యేలు, మంత్రుల స్థాయిలో భారీ పందెంబరులు సిద్ధమయ్యాయి. పండగ దాటిందంటే పోలీస్ పవర్ కు ఎలాంటి పందెంరాయుళ్లు అయినా తలవగ్గాల్సిందే..లేదంటే చిన్న, పెద్ద తారతమ్యాలు లేకుండా నూజివీడు వంటి పట్టణంలో భారీ స్థాయి పేకాట క్లబ్బు నిర్వహణకు సైతం అడ్డుకట్ట వేసి 286 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి సత్తా చాటిన చరిత్ర ఏలూరు జిల్లా పోలీసు వారిది అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొసమెరుపు ఏమిటంటే.. ఏది ఏమైనా సంక్రాంతి పండుగ పేరిట జరిపే కోడి పందాలు, పేకాట వంటి జూద క్రీడలలో గెలుపు ఎవరిదైనా వేల సంఖ్యలో మూగజీవాలు రక్తం ఓడ్చి తమ ప్రతిభను చాటి చెప్పి కొందరు జేబులు నింపి సంతోషాన్ని కలగజేస్తే, మరికొందరికి జేబులకు చిల్లులు పెట్టి నష్టాన్ని కలిగించి బాధను మిగులుస్తాయి.

# వాసు దేవ స్వామివారికి అభిషేకంతో జన్మ ధన్యం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వాసు దేవ స్వామివారికి అభిషేకము, తులసీదళార్చన,పుష్పాభిషేకంలో పాల్గొనడం ద్వారా జన్మ ధన్యమైందని ఎంతో ఆనందంగా ఉందని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు అన్నారు.ధనుర్మాసం సందర్భంగా స్థానిక పవర్ పేటలో వేంచేసి ఉన్న శ్రీ వాసుదేవ స్వామి వారి సన్నిధానంలో అర్చక స్వామిశ్రీ కందుకూరి వెంకట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులచే దశావతార పూర్వక ఏకాదశ ద్రవ్య స్నాపనము (అభిషేకము) నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులు మాట్లాడుతూ ధనుర్మాసం సందర్భంగా వాసుదేవ స్వామి వారికి అభిషేకాలు విశేష అర్చన కార్యక్రమాలు నిర్వహించడం జన్మ ధన్యమైంది అన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం వేద పండితులు మేయర్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు,కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలుఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జవ్వాజి రామ గోపాల్,ఈవో ఎం.రామాంజనేయులు మేయర్ దంపతులను సత్కరించి పూజా కార్యక్రమా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పెద్దలను వృద్ధులను గౌరవిస్తూ వారి అనుభవాలను స్ఫూర్తిగా తీసుకోవాలి





,మేజర్‌న్యూస్ : మన పురాణాల్లో వేదాల్లో స్త్రీకి ప్రథమ స్థానం ఇవ్వబడింది స్త్రీ శక్తి స్వరూపిణి. నేటి విద్యార్థులు పెద్దలను వృద్ధులను గౌరవిస్తూ వారి అనుభవాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు బ్రహ్మశ్రీ మైలవరపు లక్ష్మనరసింహం. స్థానిక సెయింట్ థెరిసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో జనవరి 7,8 తారీకులలో ప్రాచీన భారతీయ సాహిత్యం వ్యక్తిత్వ వికాసం అనే అంతర్జాతీయ సదస్సులో స్థానిక సంస్కృత పండితుడు అవధాని ప్రవచనకర్త బ్రహ్మశ్రీ మైలవరపు లక్ష్మ నరసింహ పాల్గొని ప్రసంగించారు.సెంట్రల్ యూనివర్సిటీ తమిళనాడుకు చెందిన విభాగా దిపతి డాక్టర్.ఎస్.వి.ఎస్.ఎస్. ఎన్ రాజు మాట్లాడుతూ వేదాలు ఉపనిషత్తులు, ఆత్మజ్ఞానం యోగ, ధ్యానం అంతర్గత శక్తిని ప్రశాంతతను పెంపొందించుకోవడానికి మార్గ నిర్దేశం చేస్తాయన్నారు. విజయనగరం జిల్లా తగరపువలస గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన అయ్యగారి సీతారత్నం మాట్లాడుతూ మహాభారత రామాయణంలో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ఎన్నో విషయాలు ఉన్నాయన్నారు. ప్రాచీన భాషా విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరుకు చెందిన డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్ మాట్లాడుతూ వేదాలు ఉపనిషత్తులు ఇతిహాసాలు పురాణాలు కావ్యాలు నైతిక విలువలు,ధర్మం,కర్తవ్యం,ఇంద్రియ నిగ్రహం అతిథి సత్కారం వంటి ఎన్నో విలువలతో పాటు స్వధర్మే నిధనం శ్రేయఃఅనే విషయాలు మనకు నేర్పిస్తాయన్నారు.

కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్ మెర్సి మాట్లాడుతూ ప్రాచీన భాషా విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు వారి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల హిందీ తెలుగు విభాగానికి చెందిన అధ్యాపకులు నిర్వాహకులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. డాక్టర్ ప్రసాద్ తోటకూర. స్థానిక సీన్ థెరెసా మహిళా స్వయంప్రతి కళాశాలలో జరిగిన రెండు రోజులు అంతర్జాతీయ సదస్సులో ముగింపు సభలో పాల్గొన్న తానాపూర్వ అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్ మన చతుర్వేదాలలో పురాణాలలో వ్యక్తిత్వ వికాసం గురించి ఏ విధంగా వ్రాయబడిందో వివరించారు.

# సంక్షేమ - అభివృద్ధి అవకాశాలను ఎస్‌సిలు వినియోగించుకోవాలి

**మొదటిపేజి తరువాయి**

ఋణాలను సద్వినియోగం చేసుకుని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా యువత ముందుకు అడుగులు వెయ్యాలని,ఇందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఎస్సీ,ఎస్టీ కులాలు వారికి ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్లను అమలు చేసి, వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అధికారులు మరింత శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఎస్సి,ఎస్టీ అట్రాసిటీయాక్టు తమకుతాము రక్షించు కోవడానికే గాని,అమాయకులను శిక్షంచుటకుకాదనిస్పష్టం చేశారు .జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సంక్షమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలు కుటుంబాలకు రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేస్తున్నామని తెలిపారు.జిల్లా ఎస్సీ కె.ప్రతాప్‌శివకిషోర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ వర్గాలు నుండి పోలీసు స్టేషనులో ఎటువంటి ఫిర్యాదు వచ్చినా ముందుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, క్షేత్రస్థాయిలో ఒకటికి నాలుగు సార్లు పరిశీలన చేసి వారికి అన్ని విధాలుగా ఫ్రెండ్లీ పోలీసు సహకారం అందిస్తున్నామని అన్నారు. పోలీసు శాఖలో అన్ని రకాలు ఉద్యోగాలు కల్పనలో ఎస్సీ రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో ఏపి ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టరు దాసరి ఆంజనేయులు, యస్సి కమిషన్ సభ్యులు రావాడ సీతారామ్, డా.పి.గౌతమ్, మేకల భిక్షం( దాసు), ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవోలు యం. అచ్యుత అంబరీష్, యం.వి. రమణ, జిల్లా వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి పాలకవర్గం కృషి చెయ్యాలి

**మొదటిపేజి తరువాయి**

ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయాలను మరింతగా అభివృద్ధి చేయాలని హైందవ ధర్మాన్ని కాపాడుతూ భక్తుల సౌకర్యార్థం మెరుగైన చర్యలు చేపట్టాలని సూచించారు. మరో ముఖ్య అతిథి ఉమ్మడి జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ మిత్ర ధర్మం పాటిస్తూ జనసేన పార్టీకి వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం అభినందనీయమని రఘురామకృష్ణంరాజు నమ్మకాన్ని పడమటి త్రిమూర్తులు నిలబెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో చెరుకువాడ టిడిపి గ్రామ అధ్యక్షులుఉంగరాల నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ఇర్రింకి బుజ్జి,నాయకులు కట్టా రాంబాబు,కట్టా నరసింహ మూర్తి, కుచ్చు శివకృష్ణ,గుండా బత్తుల సతీష్, మంతెన సాయి లచ్చిరాజు,పేరిచర్లబాలరాజు,నల్లూరి వెంకటేశ్వరరావు, గోనబోయిన వీర్రాజు, గోనబోయిన భీమా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం వ్యవసాయ, అనుబంధ రంగాల రుణ లక్ష్యాలు

**మొదటిపేజి తరువాయి**

అందించగా, 19 వేల 340 మందికి 110కోట్ల రూపాయలు సాగుకు రుణాలు అందించారని, అర్హులైన ప్రతీ కౌలు రైతుకు సాగు నిమిత్తం రుణాలు అందించే దిశగా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంలో 8195 దరఖాస్తులు అందగా 4317 మందికి మంజూరు చేసి, 3300 దరఖాస్తులు తిరస్కరించారని, అందుకు గల కారణాలను ఎంపీ బ్యాంకర్లను అడిగి తెలుసుకున్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ క్రెడిట్ కార్డు లను జిల్లాలోని రైతులందరికీ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల నుండి పట్టణాలకు వ్యాపారం నిమిత్తం వచ్చే వీధి వ్యాపారులకు పిఎం స్వనిది రుణాలను అందించాలని కోరారు.ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ సిసిఆర్సీ కార్డులు జారీ చేసిన ప్రతీ కౌలు రైతుకు సాగుకు రుణాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ డిజిఎం అభిషేక్, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎన్.శ్రీనివాస్, ఎల్డిఎమ్ నీలాద్రి,నాబార్డ్ డిడిఎమ్ అనిల్ కాంత్, ఎల్డిఎమ్ నీలాద్రి, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు,పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ వెంకటరావు, వ్యవసాయాధి కారి హబీబ్ భాష, డిఆర్డిఏ పీడీ విజయరాజు,ఉద్యానవనాల శాఖ డిడి షాజా నాయక్, సెట్వేల్ సీఈఓ ప్రభాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, బ్యాంకర్లు, అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# వై ఎన్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో శుక్రవారంసంక్రాంతి సంబరాలు సాంప్రదాయం ఉట్టిపడేలా నిర్వహించారు. కళాశాల పాలకవర్గ సభ్యులు భోగి మంట వెలిగించడంతో సంబరాలు మొదలయ్యాయి. కోలాటాలు, గరగల నృత్యాలు, గంగిరెద్దుల ఆటలతో, విద్యార్థిని విద్యార్థుల సంప్రదాయ దుస్తులతో కళాశాల ప్రాంగణమంతా కోళాహాలంగా సంబరాలు జరిగాయి. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా నరసాపురం డి.ఎస్.పిడాక్టర్ శ్రీ వేద మాట్లాడుతూ, సంక్రాంతిని విద్యార్థుల జీవితాలతో పోల్చారు. సంక్రాంతి పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, సంక్రాంతి నాటికి లోగిలన్నీ పంటలతో ధనధాన్యాలతో తుల తూగుతాయని, అందుకే సంక్రాంతి జీవితంలో పరిపూర్ణత తీసుకొస్తుందని, అదేవిధంగా విద్యార్థులు కూడా చక్కగా చదువుకొని, ఉన్నత స్థానాలు అధిరోహించి, పరిపూర్ణమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షంచారు.

నేను 9వ నెల గర్భవతిగా ఉన్నప్పుడు ఎంతో కష్టపడి ప్రిలిమినరీ పరీక్షలు రాసి తర్వాత మూడు నెలల్లో మెయిన్ పరీక్షలు రాసి, డి.ఎస్.పి ఉద్యోగాన్ని పొందానని, దృఢ సంకల్పం ఉంటే ఏదీ అసాధ్యం కాదని అందుకే తనని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని తెలిపారు. సెంట్రల్ లండన్ డిప్యూటీ మేయర్ డాక్టర్ ఆరేటి ఉదయ్ మాట్లాడుతూ, ఒక వ్యక్తికి దేశాన్ని గాని ప్రపంచాన్ని గాని మార్చే శక్తి ఉంటుందని అటువంటి వ్యక్తిని యుగపురుషుడు అంటారని, ఎవరిని ఎప్పుడు చిన్నచూపు చూడకూడదని, ఎవరిలో ఏ శక్తి దాగి ఉందో తెలియదని తెలిపారు. కళాశాల యాజమాన్యం అతిథులను ఇరువురును ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు.

విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమశీలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అందే రామ సతీష్, కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘురామారావు, పాలకవర్గ సభ్యులు చేగోండి సత్యనారాయణ రావు, రెడ్డప్ప ధవేజీ, ఆర్ వి సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, పీజీ ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ రంగినీడి పార్థసారథి, డైమండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అందే రామకృష్ణ, బీఈడీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి శాంతి తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు,గుండాటకు దూరంగా ఉండాలి : తాసిల్దార్





**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల తాసిల్దార్ నజీముల్లాషా అధ్యక్షతన సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కోడి పందాలు గుండాట, పేకాట మొదలైన కార్యక్రమాలను అరికట్టుటకై మండల స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయమైన సంక్రాంతి పండుగ సందర్భంగా చెడు సాంప్రదాయమైన కోడి పందాలు,పేకాట,జూదం, గుండాట మొదలైన కార్యక్రమాలు గ్రామాలలో నిర్వహించకుండా గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అందరూ అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని, ఈ చెడు సాంప్రదాయాలను అరికట్టాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో కే వాణి, డిప్యూటీ ఎంపీడీవో ఏ సుందరి, ధర్మాజీ గూడెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె వెంకన్న, వెటర్నరీ డాక్టర్ కిరణ్,మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎస్ ప్రభుదాస్, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు మహిళా పోలీసులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**– 17 నుంచి పారిశుధ్య రధాలు : జడ్పీ సీఈవో శ్రీహరి**

**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** గ్రామాలలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్య వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పరిషత్ సీఈవో శ్రీహరి హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఉంగుటూరు మండలంలో తల్లాపురం అప్పారావుపేట గ్రామాలలో పర్యటించి అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయన ఇంటింటికి వెళ్లి పారిశుధ్య పరిస్థితులపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులు సరిగ్గా వస్తున్నారా ? లేదా ? అని ప్రజలను ప్రశ్నించారు. కొంతమంది వస్తున్నారని, మరి కొంతమంది సరిగ్గా రావట్లేదని ప్రజలు సీఈఓకు తెలిపారు.

ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో ఉన్నాయని ఆ నిధులను పారిశుధ్యం పరిరక్షించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈనెల 17వ తేదీన మండలానికో పారిశుధ్య రథం అందుబాటులోకి వస్తుందని జడ్పీ సీఈవో శ్రీహరి తెలిపారు. మూడు దశలుగా ఈ పారిశుధ్య రధాలు వస్తాయన్నారు. పొడి చెత్త సేకరణకు ప్లాస్టిక్ ,అట్టలు,పుస్తకాలు, పాడైపోయిన వస్తువులు మొదలగునవి పొడి చెత్త రూపంలో ఈ పారిశుధ్య రథల ద్వారా సేకరణ జరుగుతుందని, దానికి బదులుగా నిత్యవసర వస్తువులు గృహాల్లో ఉపయోగపడే కందిపప్పు సబ్బులు పేస్టులు మొదలైనవి ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఉంగుటూరు ఎంపీడీవో జి ఆర్ మనోజ్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధి లో గల జీవీఎస్ విఆం ఎమ్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబ రాలును డాక్టర్ సంగినీడి వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు, దీనిలో భాగంగా భారతీయ ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సాంప్రదా యాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులు అనేక రకాలైనటు వంటి వేషధారణలో అలరించారు అలాగే బాలికలు పాఠశాల ఆవరణలో అనేక రకాలైనటువంటి రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని రంగుల మయంగా మార్చివేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్ రాయపూడి మాట్లాడుతూ సంక్రాంతి అనేటువంటిది మన తెలుగువారి పండుగలలో ప్రధాన పాత్ర వహిస్తుందని ఇది ముఖ్యంగా రైతుల పండగని అన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందినటువంటి విద్యార్థులకు బహుమ తులు, చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి భీమన్న. ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. లీల కుమారి. రోజా పాల్గొన్నారు,

# అఖిల భారత క్యాట్ ఫైనల్ పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయకేతనం



**చింతలవపూడి, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిష్టాత్మకంగా ఆల్ ఇండియా ఒలింపియడ్ లెవెల్ 2లో విజయ పతాకం ఎగరవేసినట్లు ప్రిన్సిపాల్ వరలక్ష్మ ప్రసన్న తెలియజేశారు. ఈ పరీక్షలలో ఆరు మంది విద్యార్థులు నగదు బహుమతి ప్రశంసా పత్రాలు సాధించగా మరో 33 మంది విద్యార్థులు మెడల్స్ సాధించారని తెలియజేశారు. విజయం సాధించిన విద్యార్థులను ఏ.జి.యం పార్థసారథి, రీజనల్ ఇంచార్జ్ ఉదయ భాస్కర్ ,కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు ,అభినందించి ఇటువంటి ఉత్తమమైన బహుమతులను మరెన్నో అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానాచార్యులు వరలక్ష్మ ప్రసన్న, అకాడమిక్ డీన్ చెన్నకేశవులు,సి. బ్యాచ్ ఇంచార్జ్ మధు,ఏ.ఓ రవీంద్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవాలి : టిడిపి ప్రెసిడెంట్ ఇజ్జిగాని





**చాట్రాయి,మేజర్ న్యూస్:** రైతన్నలు ప్రస్తుత తరుణంలో ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు కోరారు. గురువారం స్థానిక రైతు సహాయ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రస్తుత తరుణంలో ప్రకృతి వ్యవసాయంలో సాగుచేసిన ఆహార పదార్థాలను తినడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. మండల వ్యవ సాయాధికారి శివశంకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పద్ధతులు అవలంబించడం ద్వారా మేలైన పంటలను పొందవచ్చున్నారు. ప్రకృతి వ్యవసాయం ఎన్ఎఫ్ఏ రియాజ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయటం వలన మంచి పంటలను పొందడంతో పాటు, భూమి, వాతావరణం కూడా కలుషితం కాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం చేసే పలువురు రైతులను సత్కరించడం జరిగింది. నాయకులు ఆదిమూలం నాగమోహన శర్మ, నేక్కలపు వెంకటేశ్వరరావు, మండల సమైక్య అధికారి వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలు





– ప్రజాదర్బార్‌లో టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఒకపక్క అభివృద్ధి,మరోపక్క సంక్షేమ కార్యక్రమాలను అత్యంత సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దాంతోపాటూ ప్రజాసమస్యలపరిష్కారానికిసత్వరచర్యలు చేపట్టనున్నామన్నారు. ప్రజాదర్బార్‌కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు.తమ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలంటూ వచ్చే ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగించేలా కేవలం మాటలతో భరోసా కల్పించడం కాకుండా వారి సమస్యలకు తనదైన శైలిలో శాశ్వత పరిష్కారం చూపుతోన్న బడేటి చంటి ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇదేక్రమంలో ఈశుక్రవారం కూడా ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం లక్ష్యసాధన దిశగా కొనసాగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి, ఆయా సమస్యల తక్షణ పరిష్కారానికి ఫోన్‌ద్వారా సంబంధిత అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు.అలాగే మరికొన్ని సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, టెలికాం అడ్వైజరీ బోర్డ్ మెంబర్ లంకపల్లి మాణిక్యాలరావు, టిడిపి నగరాధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, పార్టీ సీనియర్ నాయకులు బెల్లపుకొండ కిషోర్,క్లస్టర్ ఇంచార్జీలు, డివిజన్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# ఛాంబర్స్ విద్యా సంస్ధలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



పాలకొల్లు,మేజర్‌న్యూస్: స్థానిక ఛాంబర్స్ విద్యా సంస్థలప్రాంగణంలో శుక్రవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి.ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు చేతులమీదుగా భోగిమంటలు వెలిగించి ప్రారంభించారు.

ఈకార్యక్రమంలో గరగ నృత్యాలు, గంగిరెద్దు లు,పిల్లల కోలాటం,బుట్ట బొమ్మలు, జంగమ దేవర,బుడబుక్కల, పిట్టలదొర లాంటిసాంప్రదాయాలతో అచ్చతెలుగుసంక్రాంతి పండుగ సంబరాలు శోభాయామానంగా నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులు, ఫుడ్ స్టాల్స్ గాంధీ స్టడీస్ నరసాపురం వారు ఏర్పాటు చేసిన గాంధీజీ జీవిత చరిత్ర ఆల్బమ్ ప్రదర్శన కంచర్ల రాజేష్ తుమ్మలపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పురాతన చారిత్రక నాణేలు కలెక్షన్ స్టాల్ విద్యార్థులలో ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయి.కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు మాట్లాడుతూ మకర సంక్రాంతి మన సంస్కృత సంప్రదాయాలకు అద్దం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ చైర్మన్ తట్టవర్తి కృష్ణమూర్తి ,ట్రెజరర్ రేపాక ప్రవీణ్ భాను,అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ ఏబిఎస్ మూర్తి ,నందుల సీతారామరావు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.బాబ్జి ,దేవరపు లక్ష్మ నారాయణ, చాంబర్స్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ కటారి నాగేంద్ర కుమార్ ,డాక్టర్ వర్మ ,నెల గుర్తు సత్యనారాయణ,లయన్ జయప్రకాష్ నారాయణ , నాగేశ్వరరావు ,అధ్యాపకులు ఎన్ రవికుమార్, జానకి రామయ్య, ఏవో రామలింగారెడ్డి, అధ్యాపక ఆధ్యాపకే ఇతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

# కమ్యూనిస్టులతోనే సమాజంలో చైతన్యం : సిపిఐ నేత వనజ




– 18న ఖమ్మంలో జరిగే సిపిఐ సభను జయప్రదం చేయాలి

ఏలూరు,మేజర్ న్యూస్ : కమ్యూనిస్టులతోనే సమాజంలో చైతన్యం వస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పార్టీ జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు జరిగిన విలేకరుల సమావేశంలో అక్కినేని వనజ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ పాలనపై తిరుగుబాటు చేసి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలుత నిలిచింది కమ్యూనిస్టు లేనని తెలిపారు. ఈనెల 18న ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ ముగింపు సభకు అధిక సంఖ్యలో జిల్లా నుంచి సిపిఐ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని ,జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జలయజ్ఞంలో భాగంగా పోలవరం ప్రాజెక్టు 45.72 మీటర్లకు డిజైన్ చేశారని రాష్ట్రంలో అధికార పార్టీలు మారినప్పుడల్లా ప్రాజెక్టును రెండు దశలుగా మారుస్తున్నారని విమర్శించారు. మొదటి దశగా డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు, రెండవ దశగా 45.72 మీటర్లుగా నిర్ణయిస్తూ ప్రాజెక్టును పూర్తిగా రిజర్వాయర్ గా మార్చే కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు.పోలవరం ప్రాజెక్టు పనుల సమీక్షకు సందర్శించిన సందర్భంలో ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన 1.20 లక్షల కుటుంబాలను సందర్శించి నిర్వాసితులకు భూమికి భూమి, పునరావాస కాలనీల నిర్మాణం,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుకు సంబంధించిన భరోసా కల్పించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాల ద్వారా ప్రజలకు హక్కులు సాధించి పెట్టిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు,ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పులూరి హేమశంకర్, బాడిస రాము, రెడ్డి శ్రీనివాస్ డాంగే,తొర్లపాటి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన



భీమడోలు,మేజర్ న్యూస్ : హైస్కూల్, మాధురి కాలేజ్, జంక్షన్ కూడలిలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు 37వ జాతీయ రహ దారి భద్రత మాసోత్స వాలను పురస్కరించుకుని భీమడోలు మండల వ్యాప్తంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హైస్కూల్, మాధురి కళాశాల విద్యార్థులకు అదేవిధంగా భీమడోలు జంక్షన్ కూడలిలో వాహనదారులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏలూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి.రమేష్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రహదారి భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. వాహనదారులు, విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జగదీష్,కళ్యాణి, ప్రజ్ఞ, మాధురి కళాశాల కరస్పాండెంట్ ప్రేమ్ కుమార్, పెనుమూడి బాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిషేధించాలి : సిపిఎం వినతి



పోడూరు,మేజర్ న్యూస్ : సంక్రాంతి సందర్భంగా జరగబోయే కోడిపందాలు జూదం పేకాట వంటి చెడు సంప్ర దాయాలను అరికట్టాలని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పోడూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాంబాబుకి శుక్రవారం వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పిల్లి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయమైన సంక్రాంతి కులమతాలకు అతీతంగా ఆటపాటలతో అందరూ కలిసి జరుపుకునే సంక్రాంతి పండుగ అని ఈసందర్భంగా చెడు సాంప్రదాయమైన కోడి పందాలు, జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు గ్రామాలలో నిర్వహించుకునేందుకు,పందాల బరెలను ఏర్పాటు చేయడం వంటి సన్నాహాలు జరుగుతున్నాయి వాటిని అరికట్టాలాన్నారు. యువతను ప్రజలను సాంప్రదాయం పేరుతో తప్పు దోవ పట్టించే వ్యక్తులపైన, పందేలు, జూదం పేకాట లను నిర్వహించి సొమ్ము చేసుకుంటున్నా వ్యక్తులపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు బొంతు శంకర్రావు, మనస్సే, వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీదారులు వేసిన రంగురంగుల ముగ్గులు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎస్ఐ టి.వెంకట సురేష్ మాట్లాడుతూ ప్రజలతో పోలీసులకు సత్సంబంధాలు పెంపొందించుకోవడానికి, సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కె.సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# సమర్థవంతంగా ప్రత్యేక అభివృద్ధి కార్యాచరణ అమలు






**– టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టీకరణ**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అవసరమైన నిధులను రాబట్టుకుంటూనే, ప్రత్యేక అభివృద్ధి కార్యాచరణను ప్రజామోదంతో దశలవారీగా, ప్రాధాన్యతా క్రమంలో అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలుగుదేశం పార్టీజిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటిచంటి స్పష్టం చేశారు. దానిలో భాగంగానే రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఏలూరు 5వ డివిజన్ టీచర్స్ కాలనీలో ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు 27లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఆర్టీసి విజయవాడ జోన్–2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటూ, స్థానికులతో మాట్లాడి,వారిసమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయన్నారు. కనీసం రహదారులను అభివృద్ధి చేసిన దాఖలాలు కూడా ఎక్కడా లేవంటూ ఆయన ఎద్దేవా చేశారు. శంకుస్థాపనలతో పేరుతో హడావిడి చేసేసిన నాటి వైసిపి పాలకులు, కొబ్బరి కాయలు కొట్టడంపైనే శ్రద్ధపెట్టారంటూ సెటైర్ వేశారు. నగర మేయర్ నూర్జహాన్, ఆర్టీసి జోన్ –2 చైర్మన్ అప్పల నాయుడు మాట్లాడుతూ ప్రజాసంక్షమంతో పాటూ,రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,టెలికాం అడ్వైజరీ బోర్డ్ మెంబర్ లంకపల్లి మాణిక్యాలరావు,జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దొడ్డిగర్ల సుభా మాలిక్,కో–ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు, క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్, డివిజన్ ఇంచార్జ్ దాసరి కామేశ్వరి, డివిజన్ కో ఇంచార్జ్ రెడ్డి నాగమణి , డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి ఈశ్వరరావు, పరస రాంబాబు, మన్యం కృష్ణ, కంపా విటల్, మాఊరి గంగాధర్ రావు, పరస ప్రసాద్ నాయకులు బొద్దాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** రైతుల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణప్రణాళిక రూపొందించి అమలు చేస్తుందని, శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజుఅన్నారు. భీమడోలులో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్(డిసిఎంఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల దుకాణాన్ని శుక్రవారం ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, శాసనసభ్యులు సంయుక్తంగా ప్రారంభించారు.ఈసందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ భీమడోలు లో ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణంలో ఎరువులతో పాటు నాణ్యమైన వరి విత్తనాల అమ్మకం నిర్వహించను న్నామన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ శేషగిరి, గుండుగొలను సొసైటీ అధ్యక్షులుఎస్. కొండబాబు, కూటమి నాయకులు పత్తి మదన్. పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల 19వ వార్షికోత్సవ వేడుకలు






**పెదవేగి,మేజర్ న్యూస్ :**సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ బిషప్ జయరావు పొలిమేర అధ్యక్షతన శుక్రవారం కళాశాల 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులు 2020 సంవత్సరం,ఎండీఎస్ 2022వ సంవత్సరం విద్యార్థులకు బేసిక్ అడ్వాన్స్ ఇంప్లాంటలజీ 2024 విద్యార్థులకు పట్టాలు ప్రదానం జరిగింది. బిడియస్ విద్యార్థులు 74 మంది, ఎంబీఎస్ విద్యార్థులకు 25 మందికి పట్టాలు అందజేశారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ స్లీవరాజు విద్యార్థులతో వైద్యానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్.చంద్రశేఖర్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా చంద్రాశేఖర్ మాట్లాడుతూ దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల రాష్ట్రంలో మంచి పేరు సంపాదించింది అని దానికి కారకులు కళాశాల చైర్మన్ ,ఏలూరు పీఠం పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ డాక్టర్ జయరావు పొలిమేర అని కొనియాడారు. కళాశాల కరస్పాండెంట్ ,సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ స్వాగతం పలికారు.కళాశాల ప్రిన్సిపాల్ యన్ స్లీవరాజు అధ్యాపకులు మీ అందరి సహకారంతో కళాశాల ఎన్ఏఏసిబి ఏ గ్రేడ్ సంపాదించిందని వారు అందరికీ అభినందనలు తెలిపారు. పట్టభద్రులైన విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన గుంటూరు పీఠాధిపతి మోస్ట్ రెవరెండ్ బిషప్ భాగ్యయ కళాశాల యందు బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అండర్ గ్రౌండ్ యందు పోస్ట్ గ్రాడ్యుయేట్ విభాగమందు బెస్ట్ అవుట్ గోయింగ్ ,టాపర్స్కి బహుమతులు ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో ఏలూరు పీఠం ఛాన్సలర్ ఫాదర్ ఇమ్మానుయేల్ బాబు జార్జ్ ,గుంటూరు జిల్లాలో కేర్ డెంటల్ కళాశాల ప్రొఫెసర్, హెచ్ ఓ డి డాక్టర్ మెహబూబ్ షేక్ , కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్, నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ పి జాకబ్ ,కళాశాల విడీఎంసి ట్రస్ట్ మెంబర్స్ వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ అనురాధ,అరున్ ,కళాశాల హెచ్ ఓడిస్ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

# విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలి



**భీమడోలు ,మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుంచే విద్యార్థులు రోడ్డు భద్రత, ఇతర అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏలూరు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు కోరారు. భీమడోలు హైస్కూల్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, రోడ్డు భద్రత విషయమై పలు అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారితో రోడ్డు భద్రతను పాటిస్తాం అనే అంశంపై ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జగదీష్ బాబు,ప్రజ్ఞ, కళ్యాణి, ఉపాధ్యాయులు మస్తాన్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి : ఐసీడీఎస్ పిఓ రాజశేఖర్



**ఉంగుటూరు, మేజర్ న్యూస్:** బాల్యవివాహాల నిర్మూలనకు అందరు సమష్టిగా కృషి చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఎం ఎస్ రాజ శేఖర్ పేర్కొన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం వెలుగు కార్యాలయంలో శుక్రవారం మండల సమాఖ్య సభ్యులకు బాల్యవివాహాలు నిరోదించుట పై అవగాహన సదస్సు నిర్వహించారు.బాల్యవివాహాలు బాలికల భవిష్యత్తును దెబ్బతీయడమే కాకుండా ఆరోగ్యపరమైన ప్రమాదాలు, విద్యలో అడ్డంకులు, సమాజ అభివృద్ధికి ప్రతికూల ప్రభావం కలిగిస్తాయన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీస్ 112 కి సమాచారం అందించాలన్నారు.బాల్యవివాహాలు వలన అనేక నష్టాలు ఉన్నాయని గ్రామం సమాఖ్య సభ్యులు ప్రతి సమావేశంలో అవగాహనా కల్పించాలని ఏపిఎం ప్రభావతి సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఎం భాగ్యలక్ష్మి, బివి శ్రీలక్ష్మి, డి శారదా మణిగ్రామం సమాఖ్య సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడిపందాలు,జూద క్రీడలు నిర్వహించేందుకు ఏర్పాట్ల పై విమర్శలు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** మండలంలో సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని కోడిపందాలు, జూద క్రీడలు అయిన గుండాట, పేక కోతాట వంటి ఆటలు నిర్వహించేందుకు స్థానిక కూటమి నాయకుల కనుసనల్లో భారీ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పెనుమంట్ర రజక పేటబిజుత్తిగ రోడ్లో ఒక రైతుకు చెందిన పచ్చిక బీటులో నేలను చదును చేయడమే కాకుండా అక్కడ ఉన్న పంచాయతీరాజ్ రోడ్డు ని కూడా పార్కింగ్ కోసం లెవెల్ చేశారని స్థానికులు అంటున్నారు.

బరి ఏర్పాటుకు విశాలంగా ఉండేందుకు రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటి పెంచిన వృక్షలను సైతం నేలమట్టం చేసినా అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారని పలువురు వాపోతున్నారు. అసలు సంక్రాంతి జూద క్రీడలు పట్ల ప్రతీ ఏటా ఈ విధంగా వ్యవహరించడం పట్ల ప్రజా ప్రతినిధులు, స్థానిక అధికారుల అండదండలతోనే ఏర్పాట్లు సాగుతున్నట్లు సిపిఎం నాయకులు కేతా గోపాల్ తీవ్రంగా విమర్శించారు.

# మేధా స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్:** తెలుగు సాంప్రదాయానికి ప్రతిక సంక్రాంతి పండుగ ప్రతి తెలుగువాడు జరుపుకునే సంబరం సంక్రాంతి పండుగ అని కొయ్యలగూడెం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు మట్టా సత్యనారాయణ తెలిపారు. మండలంలో కేంద్రంలో ఉన్న రేపల్లెవాడ గ్రామంలో మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద స్కూల్ కరస్పాండెంట్ నల్లూరి మధుఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఏర్పాటు చేయడం జరిగింది.

సంబరాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు సీనియర్ టిడిపి మహిళ నేత గంగిరెడ్ల మేఘలాదేవి,మట్ట సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగువారు కుటుంబ సమేతంగా, కుల మతాలకు అతీతంగా , జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అనివ్యాఖ్యానించారు.విద్యార్థిని విద్యార్థులు కూచిపూడి నాట్యాలు, డ్యాన్సులు, రంగవల్లులు, పేడతో తయారుచేసిన గొబ్బెమ్మలతో, భోగి మంటలతో,ఎడ్ల బండితో,కోడిపుంజులతో, చిన్నారులకు భోగి పళ్ళు అక్షంతలుగా వేస్తూ మధురమైన పాత జ్ఞాపకాలను తలపిస్తూ వైభవంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మట్ట వనజాక్ష, గంటా శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త కొల్లూరు సత్తిబాబు, జుంగ బాబ్జి, మంతెన సోమరాజు, కంభంపాటి సాయి కృష్ణ, కొల్లూరి శ్రీనివాస్, ప్రిన్సిపల్ ధనరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాతి సంబరాలు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** బెల్వాథెర్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహించిన సంక్రాతి సంబరాలు మిన్నంటాయి. స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ప్రదర్శన శాలలు ఆశ్చర్యం కలిగించాయి. విద్యర్థిని విద్యార్థులతో నిర్వహించిన నృత్య ప్రదర్శన ప్రశంసనీయం. విద్యార్థులలో వివిధ నైపుణ్యలను మెరుగుపర్చుడానికి ఉపాధ్యాయులు నిర్వహించిన కార్యక్రమాలు అభినందనీయం. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ ముళ్ళపూడి రేణుక ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఉత్తమ విద్యను అందించడం ప్రస్తుత సమాజానికి అవసరం అన్నారు.బెల్వాథెర్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్య ప్రమాణాలను ఆమె అభినందించారు.అనంతరం స్కూల్ డైరెక్టర్ అద్దంకి దీపాక్ కుమార్ ను ప్రశాంశించారు.కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ : ఆర్‌డిఓ వెంకటరమణ



**కొయ్యలగూడెం రూరల్ మేజర్ న్యూస్** ప్రతి గ్రామంలో గ్రామ సభలో నిర్వహించి ఎన్నో ఏళ్లుగా వున్న భూ సమస్యలను సరిచేస్తూ పాత పుస్తకాలకు బదులుగా నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేయడం జరుగుతుందని రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటరమణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొయ్యలగూడెం మండలం పరిధిలో ఉన్న గవరవరం గ్రామపంచాయతీ వద్ద నిర్వహించిన గ్రామసభలో రాజముద్ర కలిగిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎన్ నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు యాగంటి హరిబాబు, నల్లూరి గోపికృష్ణ, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**చాట్రాయి, మేజర్ న్యూస్,** సంక్రాంతి సంబరాలలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలలో ఉద్యోగులకు పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి 1 మాసగిరి శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు రంగవల్లులు, మ్యూజికల్ చైర్స్, ఉపాధ్యాయులకు టగ్ ఆఫ్ వార్ (తాడు లాగటం) పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో నాలుగు క్లస్టర్లలో ఒక క్లస్టర్ హెచ్‌ఎంల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తెలుగువారి సంప్రదాయ పండుగ సంక్రాంతి అని, ఈ పోటీలలో ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తిగా పాల్గొని ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు మాసగిరి ఎడ్యుకేషన్ ట్రస్టు ద్వారా బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఇటువంటి ఆటవీడుపు కార్యక్రమాలు చేపట్టటం ఆదర్శినియంగా ఉందని ఎంఈఓ2 బ్రహ్మచారి అన్నారు. అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొనడం సంతోషమని ఎంఈవోలు పేర్కొన్నారు.

## లైంగిక వేధింపుల నిరోధం అందరి బాధ్యత



**పెనుగొండ ,మేజర్ న్యూస్:** లైంగిక వేధింపులపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వయం రక్షణకు విద్యార్దినులను కరాటే వంటి వాటిని నేర్చుకోవాలని కృష్ణా రెడ్డి అన్నారు.చిన్నారుల పై లైంగిక వేధింపుల నివారణకు మండల స్థాయి ట్రైనింగ్ క్యాంప్ ను ఎంపిడివో కార్యాలయం నందు నిర్వహించారు.తణుకు జిల్లా ఆసుపత్రి క్లినికల్ సైకాలజిస్ట్ ఎన్.వి. ఆర్. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక వేధింపులు ఏ ఏ రూపాలలో జరిగే అవకాశం ఉంది.వాటిని ఏ విధంగా తగ్గించగలము అనే అంశాలను తెలియజేశారు.అలాగే లైంగిక వేధింపులు జరిగితే దాని ప్రభావం చిన్నారులు పై ఫిజికల్ గా ,మానసికంగా ఏ రకంగా ఉంటుంది వీటికి అవసరం అయిన ట్రీట్మెంట్ డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్, జిల్లా ఆసుపత్రి తణుకు నందు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎంపిడిఓ ఆఫీసు ఏవో టి.శ్రీనివాసు,పెనుగొండ ఎంఈవో-1 డి.శుభాకర రావు, ఎంఈవో-2 పి.రామకృష్ణ ,ప్రధాన ఉపాధ్యాయులు కె. విఘ్నేశ్వర రావు, వి.సత్యప్రియ రామ్, డి.రాంబాబు, ఎస్. నరసింహం ,గ్రామ మహిళా సంరక్షణా కార్యదర్శి, వెల్ఫేర్,ఎడ్యుకేషన్ అసిస్టెంట్, మెడికల్ సిబ్బంది,ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భాష్యంలో సంక్రాంతి సంబరాలు



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ భాష్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఎంతో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వెస్ట్ జోన్ ఇంచార్జ్ శ్రీమన్నారాయణ రెడ్డి,చాంప్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణి రోజాజీ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు

## అక్రమ మద్యం విక్రయాలు,రవాణపై ప్రత్యేక నిఘా



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రాబోయే సంక్రాంతి పం డుగను దృష్టిలో ఉంచు కుని, అక్రమ మద్యం విక్రయాలు, రవాణా, వినియోగం అరికట్టేందుకు పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. ఎన్ డి పి ఎల్, డి పి ఎల్ , నకిలీ మద్యం కేసుల్లో గతంలో ఇన్వాల్వ్ అయిన పాత ముద్దాయిలపై నిఘా పెంచి, మొత్తం 20 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందనీ. వీరికి చట్టాలపై అవగాహన కల్పిస్తూ, తిరిగి నేరా లకు పాల్పడకుండా ఉండేందుకు కౌన్సెలింగ్ నిర్వహించారు, ఇతర రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి పండుగ కి వచ్చేవాళ్ళు చట్టం గురించి తెలియక అక్కడి నాన డ్యూటీ పెయిడ్ లిక్కర్ తీసుకువస్తే, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఎన్ డిపిఎల్ మద్యం రవాణా చేస్తూ పట్టుబడినట్లయితే, సంబంధిత వాహనాలను సీజ్ చేయడంతో పాటు, కేసులు నమోదు చేస్తామని సిఐ మద్దాల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## కామవరపుకోటలో సొసైటీ ఉద్యోగుల రిలే దీక్షలు



**కామవరపుకోట మేజర్‌న్యూస్ :** రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు జిల్లా యూనియన్ వారి ఆదేశముల మేరకు శుక్రవారం కేకోట బ్రాంచ్ ఏరియాలోని ఆరు సహకార సంఘాల కార్యదర్శులు , సిబ్బంది రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు.కామవరపుకోట బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులు కెవివి సత్యనారాయణ,సెకరెటరీ జి భుజంగరావు సీఈఓలు తనగల వీరవెంకయ్య,కాటి మామిల్లు ,శ్రీనివాసరావు,గంగాధర్,ఆరుసంఘాలసిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ నేత శ్రీనివాస్‌కు ఉత్తమ యూనిట్ ఇన్చార్జిగా ప్రశంసలు



**నరసాపురం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీలో క్రమ శిక్షణ, అంకిత భావంతో పని చేసే వారికి ఎల్ల ప్పుడూ తగిన గుర్తింపు ఉంటుం దని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సలహాదారు ఎంఏ షరీఫ్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కమిటీ గుర్తించి అందజేసిన ప్రశంసా పత్రాలుపంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన సభకు ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షత వహించారు. ఈ సభలో షరీఫ్ మాట్లాడుతూ ఫ్రెండ్ర శ్రీనివాస్ 2008 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో చేరి క్రియాశీలకంగా వ్యవహరించారని గుర్తించిన పార్టీ అధిష్టానం పట్టణ బీసీ సెల్ అధ్యక్షునిగా నియమించింది అన్నారు. అనంతరం మరింత మెరుగైన ఫలితాలు పార్టీ అభివృద్ధి కోసం చూపించడంతో జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధిగా నియమించిందన్నారు.అనంతరం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి వచ్చిన ప్రశంస పత్రాన్ని శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోళ్ల పెద్దిరాజు, రాష్ట్ర మత్స్యకార సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

# వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ, వికసిత్ భారత్ జి రాంజి కాపీలు దగ్ధం చేయాలి



ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటీకరించే విధంగా పి పి పి విధానం లో వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ఉత్తర్వుల కాపీలను, వికసిత్ భారత్ జి రాం జి కాపీలను భోగి మంటలలో వేసి తగలబెట్టి నిరసన తెలపాలని సిపిఐ కార్యకర్తలకు జాతీయ కార్యవర్గ సభ్యురాలు, జిల్లా సిపిఐ ఇన్చార్జి అక్కినేని వనజ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ విస్తృత సమావేశం బాడిశ రాము అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అక్కినేని వనజ మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. నిరుద్యోగులకు సంబంధించి ఉపాధి కల్పిస్తామని, ఉపాధి కల్పించని పక్షంలో ప్రతి నిరుద్యోగికి నెలకి మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఇస్తామని హామీ ఏమైందో ?అర్థం కావట్లేదని ఆమె రాష్ట్ర ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సిపిఐ శతాబ్ది ఉత్సవాలుకార్యక్రమం జిల్లాలో అన్ని మండలాలలో, పట్టణాలలో ఘనంగా జరిగాయని తెలిపారు. ఈనెల 18న ఖమ్మంలో జరుగుతున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాలు ముగింపు సభకు జిల్లా నుండి 3వేల మంది వెళ్లాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కారం ధారయ్య,ఉప్పులూరి హేమ శంకర్, నిమ్మగడ్డ నరసింహ, జేవి రమణ రాజు, తొర్లపాటి బాబు, రెడ్డి శ్రీనివాస్ డాంగే, సిపిఐ నాయకులు టీవీఎస్ రాజు, బి.ఎన్.సాగర్, గోలిమే బాల యేసు పాల్గొన్నారు.

## కె ఆర్ ఆర్ స్కూల్లో వైభవంగా సంక్రాంతి సంబరాలు




కామవరపుకోట ,మేజర్ న్యూస్ : కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఉన్న కె ఆర్ ఆర్ బ్రైట్ మైండ్స్ విద్యాసంస్థలందు భోగి సంక్రాంతి పండగల సందర్భంగా శుక్రవారం స్కూలు ఆవరణ ప్రాంగణంలో వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రాంగణ ఆవరణలో భోగి మంటలు వేసి గంగిరెద్దులతో స్కూలు ఆవరణ చుట్టూ గంగిరెద్దుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. విద్యార్థులు చిన్నతనం నుంచే పండగలు ఎలా ఉంటాయో భోగి సంక్రాంతి పండుగ యొక్క చిత్రాలను స్కూలు ప్రాంగణంలో ముగ్గులు వేసి రంగులు దిద్ది గొబ్బెమ్మలు పెట్టి పూలతో అలంకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు స్కూల్ టీచర్స్ యాజమాన్య సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది.

## దేవస్థానం అభివృద్ధికి పాలక మండలి కృషి చేయాలి

– ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్




ముదినేపల్లి ,మేజర్న్యూస్ : దేవస్థానం అభివృద్ధికి పాలకమండలి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ముదినేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మ నరసింహస్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. చైర్మన్ గా బూరుబోయిన బాలాజీ , పాలకమండలి సభ్యులుగా జంపాన నాగగిరిరాజు , నీలం మంగమ్మ , కుందేటి పావని ,చలపాక మహంకాళమ్మ , పామర్తి సీతామహాలక్ష్మ , చింతగుంట శ్రీనివాస్ ,మంజుదారు కమల ,కొరగంటి పణీంద్ర చేత ఆలయాల తనికిదారి వి సుధాకర్ , ఈవో ఆకుల కొండలరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నర్సింహారావు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ,బిజెపి జనసేన మండల పార్టీ అధ్యక్షులు సత్యవోలు నాగలక్ష్మ ,వీరంకి వెంకయ్య,నాయకులు ఏ ఎన్ బాబు ,బొంగు రవికుమార్,దావు నాగరాజు ,పోసిన పాండురంగారావు ,కొత్తూరు చిట్టిబాబు ,చలసాని జగన్మోహన్రావు ,యర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా సంక్రాంతి సంబరాలు




లింగపాలెం, మేజర్న్యూస్ :- లింగపాలెం చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో కన్నుల పండువగా సంక్రాంతి సంబరాలు. లింగపాలెంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సంక్రాంతి వేడుకలు అంబరాన్నంటాయి. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ మొత్తాన్ని తోరణాలతో అందంగా అలంకరించారు.

రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణలో సాంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి భోగి మంటల చుట్టూ తిరుగుతూ పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. చక్కటి నృత్యాలతో, కోలాటాలతో, గ్రామీణ కళా రూపాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిట్టిబొమ్మ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నేటి తరం విద్యార్థిని, విద్యార్థులు, యువత మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో కరస్పాండెంట్ చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ చిట్టిబొమ్మ విజయలక్ష్మ,పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రీయ కృషి వికాస్ యోజన శిక్షణ కార్యక్రమం



పాలకోడేరు మేజర్ న్యూస్; గొరగనముడి రైతు సేవా కేంద్రంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ డి ఏ కే ఎస్ ఎస్ శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల వెంకట శివరామరాజు (శివాజీరాజు)పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ వరిలో వివిధ యాజమాన్య పద్ధతుల్లో పురుగు మందు కలుపు మందు రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలని అన్నారు. శివాజీరాజు మాట్లాడుతూ ఇటువంటి వ్యవసాయ శిక్షణ కార్యక్రమాలు వ్యవసాయ అధికారుల సూచన మేరకు ఎరువులను వాడినట్లయితే రైతులు అధికదిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ సి ఏ ఓ బాల నాగేశ్వరమ్మ మండల వ్యవసాయ అధికారి బి సంధ్య రైతులు పాల్గొన్నారు.

## క్రైస్తవులపై దాడులు అరికట్టాలి



ఏలూరు,మేజర్ న్యూస్ : అనంతపురంలో సువార్త ప్రకటిస్తున్న పాస్టర్ వాహనం పై మతోన్మాదులు చేసిన దాడి కి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు శాశ్వత ప్రణాళిక రూపొందించి పాస్టర్ లందరికీ రక్షణ కల్పించాలని, దూర దృష్టితో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ నేషనల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ జీవన్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరులో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ను పాస్టర్లతో కలిసి సమస్యలు వివరించారు వినతి పత్రం అందజేశారు. క్రైస్తవ సమాధుల తోట స్థల సేకరణ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా పాస్టర్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్డీ సిమ్ తానంకి సుధాకర్ జేమ్స్ తదితరులు ఉన్నారు.

## జేసి టి.రాహుల్ కుమార్కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు




భీమవరం,మేజర్ న్యూస్ : జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు డీఆర్వో, జిల్లాలోని పలువురు జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, కలెక్టర్ కార్యాలయం అధికారులు, సిబ్బంది జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలను, మొక్కలను అందజేసి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలకుఎదగాలని ఆకాంక్షంచారు. జాయింట్ కలెక్టర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపినవారిలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, డీటీలు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కొప్పర్రు ఎలిమెంటరీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాలు మండలంలోని కొప్పర్రు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లి వరలక్ష్మ, ఎంపిటిసి పత్తి లక్ష్మ సంపూర్ణ వార్డ్ మెంబర్స్ అందరూ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భోగి మంటలు చిన్న పిల్లలకి భోగి పళ్ళు వేయడం జరిగింది.

మా విద్యార్థులు గొబ్బిళ్ళలు పెట్టారు. చివరిగా బొమ్మలికొలువుని ప్రారంభించడం జరిగింది. ఈ బొమ్మల కొలువులో కేదార్నాథ్ అయోధ్య బద్రీనాథ్ దారి దేవి గుడిలో నమూనాలు ఏర్పాటు చేయడం చేశారు. కుటీర పరిశ్రమకు చేయూతనివ్వాలని ఉద్దేశంతో కొండపల్లి బొమ్మలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అయినా పూర్ణ కలశంతో బొమ్మలతోని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతారామ దేవస్థానం మాజీ చైర్మన్, చిన మిల్లి వీరబాబు, చిత్రకారుడు నూకల రత్నాజీ పోలిశెట్టి రమేష్, పోలిశెట్టి బులిసత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీల హక్కులు నిర్లక్ష్యం చేసిన అధికార్లపై చర్యలు

- ప్రజాదర్బార్ అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టిపెట్లాలి
- రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమీషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్



**ఏలూరుమేజర్ న్యూస్ :** స్థానిక రెవిన్యూ అతిధిగృహంలో శుక్రవారం ప్రజాధర్భార్ నిర్వహించి, ప్రజలు, అసోసియేషన్ ప్రతినిధులు నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమీషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కె.ఎస్.జవహర్ పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ, ప్రభుత్వ చట్టాలు, ప్రభుత్వ నోటిఫికేషన్లు,వంటి ప్రభుత్వాన్ని సంబంధించిన అన్నింటిపైనా కమిషన్ కు పర్యవేక్షణ చేసే అధికారం ఉందన్నారు. భారత రాజ్యాంగంలో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కల్పించిన హక్కులను కాపాడటంతో పాటు నిర్లక్ష్యం చేసిన అధికార్లుపై కమిషన్ స్పందించి తదనుగుణంగా చర్యలకు సిఫార్సు చెయ్యడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 2018 తర్వాత ఎస్సీ కమిషన్ సరిగ్గా పనిచేయ లేదని,ఎస్సీ వర్గాలు ప్రజలు,సంఘాలు సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో క్రొత్త ఎస్సీ కమిషన్ ఏర్పడిందని మరలా పూర్వవైభవం తీసుకు వస్తామని అన్నారు. ఏలూరులో ఎక్కువ కేసులు పెండింగ్లో ఉన్నాయని ఎస్సీ అట్రాసిటీ కేసులు 34, భూసమస్యలు 22, సాధారణ కేసులు 21 ఉన్నాయని అన్నారు. ఏలూరు జిల్లాలో కొందరు అధికారులకు ఫోన్ చేసినా మీటింగులో ఉన్నామని చెపుతున్నారని, మీటింగు అయిన తర్వాత తిరిగి ఫోన్ చెయ్యుటలేదని అసహనం వ్యక్తం చేశారు. పోలవరం తహశీల్దారుకు రెండు కేసులు ఎస్సీ కమిషన్ పంపినా నేటివరకు పరిష్కారం కాలేదని, ఇదే సంఘటనలు పునరావతం అయితే యస్సి కమిషన్ సీరియస్ గా తీసుకుంటుందని అన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులను కమిషన్ కు పిలిపించి విచారణ చేస్తామని అన్నారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఎక్కడైనా నిర్లక్ష్యం చేసినా,కులవివక్ష చూపినా కమిషన్ ఒక కన్నేసి ఉంచుతుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలను అమలు చేయకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎస్సీ కమిషన్ కార్యదర్శి చిన్న రాముడు,ఏపి యస్సి కార్పొరేషన్ డైరెక్టరు దాసరి ఆంజనేయులు, జిల్లా సాంఘీక సంక్షమశాఖ డిడి వై. విశ్వమోహన్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి,తహశీల్దారు కె.గాయత్రిదేవి, సంబంధిత అధికారులు, జిల్లా సాంఘీక సంక్షమశాఖ అధికారులు, ప్రజలు, అసోసియేషన్ ప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.


# వినతులు స్వీకరించిన 'దేశం' నేతలు షరీఫ్, రామరాజు

**నరసాపురం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎంఎస్ షరీఫ్ హాజరయ్యారు.ఈ వేదిక ద్వారా నియోజకవర్గానికి చెందిన ప్రజలు పార్టీ కార్యకర్తల నుండి ఇళ్ల స్థలాలు పెన్షన్లు,రోడ్లు, డ్రైనేజీలు, ఇంకా తదితర స్థానిక సమస్యలపై వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరించారు.స్వీకరించిన ప్రతి సమస్యను పరిశీలించి, వాటికి తగిన పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో వెంటనే సంప్రదింపులు జరిపి కార్యాచరణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి డా.శిరిగినిడి రాజ్యలక్ష్మి, సంకు భాస్కర్ నాయుడు,జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి పెంద్ర శ్రీను, జిల్లా ఐటిడిపి దొంగ పద్మారావు,జిల్లా కార్యదర్శి బాలం ప్రతాప్, జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి నాగేశ్వరరావు, టౌన్ బిసి సెల్ అధ్యక్షులు కొప్పాడి సత్యన్నారాయణ, టౌన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండిమౌలాలి ఖాన్, టౌన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గునిశెట్టి సత్యనారాయణ,



టౌన్ సెక్రెటరీ బంగా రమేష్,యూనిట్ తుమ్మలపల్లి లక్ష్మనారాయణ,జెట్ల నాగేశ్వరరావు, శృంగారకవి శ్రీనివాస్, బొర్రా చిన్నాయమ్మ, దొంగ రామలక్ష్మి, బస్వాని నాగమణి, గుడాల రామకృష్ణ, కుక్కల రవి, మావూరి ఆనంద్, నాట్ర నరేష్,నాగిడి రాంబాబు, కొల్లబత్తుల నరసింహారావు, బొమ్మిడి అర్జునరావు, జక్కం కాశి, దొంగ మురళీ,దాసరి సురేష్, దేశెట్టి సత్యనారాయణ, యలమంచిలి విజయ్, పడాల సత్యనారాయణ, కటకంశెట్టి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం



- డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు

**ఉండి, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా మైక్రో వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. శుక్రవారం ఉండి మండలం చెరుకువాడలో సుమారు 7 లక్షల 50వేల రూపాయలతో జల జీవన మిషన్ ,కెనరా బ్యాంక్ ఆర్థిక సహాయంతో నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్స్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో దాదాపు అన్ని గ్రామాల్లో మైక్రో వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని కాలువలు ప్రక్షళన చేసి రైతులకు స్వచ్ఛమైన సాగునీరు అందిస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలు స్వచ్ఛమైన త్రాగునీటిని సద్వినియోగం చేసుకొని రోగాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు మంచినీటి చెరువును సుందరీకరించిన గ్రామ సర్పంచ్ కొండవీటి సాంబశివరావును (శివయ్య) ఆయన అభినందించారు చెరువు చుట్టూ చక్కని మొక్కలు పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉంగరాల నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఇర్రింకీ బుజ్జి, మంతెన చంటిరాజు,గుండా బత్తుల సతీష్, కట్టా రాంబాబు, కన్నెగంటి రూట్ కళ తదితర నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి : ఎమ్మెల్యే రోషన్ కుమార్



**చింతలపూడి, మేజర్ న్యూస్:** నియోజకవర్గం ప్రజల కోసమే ఎమ్మెల్యే ప్రజా దర్బార్ అని చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి నగర పంచాయతిలో చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఈ సందర్బంగా ప్రగడవరం పంచాయతీ ముక్కంపాడు, గ్రామానికి, స్మశానం వాటికా, కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ లు పూడికలు తీయాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేసేరు. అదే విధంగా, రేచర్ల, యర్రగుంటపల్లి స్మశానం వాటికా గురించి పలు వినతిపత్రంలు అందజేసారు. ఈ సందర్బంగా సమస్యలు పరిష్కారం చేయాలనీ, అధికారులకు ఆదేశాలు జారీ చేసేరు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ అభివృద్ధికి యువత మరింత కృషి చేయాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్





**దెందులూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ శుక్రవారం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలోని ప్రభుత్వ వ్యాయామ పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ నేటి యువత ఎఐ టెక్నాలజీ వంటి అత్యాధునిక రంగాలలో ఎంతో ముందడుగు వేసిందని, అత్యధిక టెక్నాలజీని మరింత అభివృద్ధి చేయడంలో యువత ఇంకా కృషి చేయాలని మన పూర్వీకులు ఇచ్చిన అనుభవాలతో అభివృద్ధి చెందుతూ వచ్చామని దానికి తోడుగా ఈ ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి దేశాభివృద్ధికి విశేష కృషి చేయాలని సూచించారు.న్యాయ సేవాధికార సంస్థలు ఉచిత న్యాయసహాయాన్ని అందిస్తాయని ఉచిత న్యాయసహాయం కొరకు 15100 సంప్రదించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీ పి.రత్నరాజు, పారా లీగల్ వాలంటీర్ మానుకొండ రామ్మోహనరావు,వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ఇమ్మానుయేలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఎస్వికెపి స్వర్ణోత్సవ సంబరాలు



**పెనుగొండ, మేజర్ న్యూస్:** ఎస్వికెపి విద్యాసంస్థలు స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ తరుణంలో నేటి నుండి అనగా 10,11, 12 తేదీలలో స్వర్ణోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు తెలిపారు.ఈ కళాశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిందని ఈ 50 సంవత్సరాలలో శాస్త్ర సాంకేతిక, విద్యా నైపుణ్యాలలో ఎంతో ప్రగతిని సాధించి ఉన్నత విద్యా రంగాలలో అగ్రగామిగా ఎస్వికెపి కళాశాల నిలిచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే తమ కళాశాల ముఖ్య ఉద్దేశమని, ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. కళాశాల అధ్యక్షులు తాడి నాగిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ ఈ స్వర్ణోత్సవ సంబరాలకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే ఈ స్వర్ణోత్సవ వేడుకలకు పూర్వ విద్యార్థుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# వైసిపి బలోపేతానికి కృషి చేయాలి



– వైసిపి సంస్థా గత సమావేశంలో నేతల పిలుపు

**కామవరపుకోట,మేజర్ న్యూస్:** రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ కంభం విజయరాజు అధ్యక్షతన,మండల పార్టీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ, ఆధ్వర్యంలో వీరిశెట్టి గూడెం సర్పంచ్, దేవరపల్లి రామ్మోహన్ రావు (బుజ్జన్న) ంనాయకత్వంలో ఈరోజు కామవరపుకోట మండల "పార్టీ నిర్మాణ సంస్థగత సమావేశం" నిర్వహించడం జరిగింది.కామవరపుకోట, మండల స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో మండల,అనుబంధ విభాగాల కమిటీలు, గ్రామ స్థాయి పార్టీ కమిటీలు గ్రామ అనుబంధ విభాగాలు కమిటీలు, త్వరగా నియమించాలని పార్టీ బలోపేతంపై నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేయటం జరిగినది. రానున్నది వైసిపి ప్రభుత్వమే కావున నేడు పార్టీ కోసం కష్టపడిన వారికే భవిష్యత్తులో తగిన గుర్తింపుతో పాటు గౌరవం లభిస్తుందినీ తెలియజేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు ,పార్లమెంట్ పరిశీలకులు వంకా రవీంద్రనాథ్, పార్లమెంట్ ఇంచార్జ్, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్ కుమార్ గారు, రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) నుకపెయ్యి సుధీర్ బాబు, బూత్ కమిటీ జోన్ ఇంచార్జ్ బివిఆర్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు జగ్గవరపు జానకి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ళ సతీష్ చౌదరి, జిల్లా కార్యదర్శి జయమంగళ కాసులు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గురజాల పార్థసారధి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కేసరి సరిత రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని ,అంగన్వాడీ విభాగం అధ్యక్షులు సాయిల స్వాతి యాదవ్,కామవరపుకోట వైస్ ఎంపీపీ గిరిజ, నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు మేరిగా బాబురావు, మాజీ సొసైటీ చైర్మన్ గుర్రాల రవి వీరిశెట్టి గూడెం గ్రామ అధ్యక్షుడు గణపతి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన శ్రీనివాస కళ్యాణం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలో శుక్రవారం జరిగిన శ్రీనివాస కళ్యాణం భక్తుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది.తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన ఉత్సవ విగ్రహాలతో రాజాన పండు కళ్యాణ మండపాల ప్రాంగణంలో ఈ కళ్యాణ ఉత్సవాన్ని నేత్ర పర్వంగా నిర్వహించారు. ముందుగా దైవదారులతో కూడిన కళ్యాణ మూర్తికి ఇనగడప ఆంజనేయులు ఇంటి వద్ద అభిషేకాలు,విశేష అర్చన వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.అనంతరం శోభాయాత్రగా కళ్యాణ వేదిక వద్దకు విగ్రహాలను తీసుకువచ్చి ప్రత్యేక అలంకరణతో గోదా పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సోంగా రోషన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కళ్యాణోత్సవానికి నాంది పలికారు. అనంతరం టిటిడి దేవస్థానం వేద పండితుల ఆధ్వర్యంలో కళ్యాణం జరిగింది. దాదాపు 30 జంటలు ఉభయ దాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. వ్యాఖ్యాతగా ఇమాని శశి కుమార్ వ్యవహరించారు.ఈ కార్యక్రమం రాజాన సత్యనారాయణ, మహంకాళి రామ్మోహనరావు, కొండ్రెడ్డి కిషోర్, రామాంజనేయులు, భవిరిశెట్టి మురళీకృష్ణ,అబ్బిన దత్తాత్రేయ,అల్లూరి రామకృష్ణ, కూటమి నాయకులు నేతృత్వంలో ఘనంగా జరిగింది.

## సి.ఎస్.టి.ఎస్ డిగ్రీ కళాశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక సి.ఎస్.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఉమెన్ ఎంపర్మెంట్ శాఖ, జంగారెడ్డిగూడెం మెట్ట ప్రాంత కాపు మహిళా సమాఖ్య వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ప్రసాద్ బాబు అధ్యక్షతన సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు పలు పోటీలను ఏర్పాటు చేశారు. గెలుపొందిన విద్యార్థులకు మెట్ట ప్రాంత కాపు మహిళ సమాఖ్య బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జెట్టి శైలజ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. ఈ సంబరాలలో సుమారు 150 మంది పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కల్చరల్ కమిటీ సభ్యులు డాక్టర్ పి.సన్యాసిరావు, వి.హనుమంతరావు, వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రీల్స్ మీద కాదు - అభివృద్ధిపై దృష్టి పెట్టండి

– ఎమ్మెల్యే రోషన్ కుమార్ పై వైసిపి జిల్లా అధ్యక్షులు డిఎన్ఆర్ విమర్శలు




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శుక్రవారం ఉదయం చేసిన రీల్స్ వైరల్ అయింది. జంగారెడ్డిగూడెంలో టీటీడీ దేవస్థానం ఆధ్వర్యంలో జరగనున్న శ్రీనివాస కళ్యాణానికి ఎమ్మెల్యే రోషన్ కుమార్ వెల్లబోతు గ్రీన్ ఫీల్డ్ హైవేలో క్లోజ్ చేసి ఉన్న మార్గాన్ని ఓపెన్ చేసే క్రమంలో తంత్రం కంట్రోల్ చేసుకోవడానికి సరదాగా టీం సభ్యులతో అక్కడకు వచ్చిన నాయకులతో రియల్ చేసి సందడి చేశారు.

ఈ రీల్‌లో ఆయన చేసిన నృత్యాన్ని స్టెప్పులను పలువురు వీక్షంచి ఆయనకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ హైవే బ్రిడ్జ్ పై చేసిన రూల్స్ పై జంగారెడ్డిగూడెం పర్యటనకు విచ్చేసిన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు దృష్టికి మీడియా తీసుకువచ్చింది. దానిపై డిఎన్ఆర్ మాట్లాడుతూ కుర్రాడు కదా ఆయన ఉత్సాహంగా చేసి ఉంటారు.

కుర్రాళ్ళ గురించి మాట్లాడలేను రాజకీయంగా అయితే చెబుతా ఈ కూటమి ప్రభుత్వంలో అనుకోకుండా, అనుకొని అతిథులు ఎమ్మెల్యేలు అయిన వారు చాలామంది ఉన్నారు. వారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నడవాల న్నారు. అటు ఇటు వెళ్లకుండా అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి పెట్టి ముందుకు సాగాలన్నారు.ఎన్నికల ముందు వారి నాయకులు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేరాయో పరిశీలించండి అని తెలిపారు.ఈ రీల్స్ స్టెప్పులకు ప్రాధాన్యత అక్కరలేదని డిఎన్ఆర్ పేర్కొన్నారు.

## తడికలపూడిలో హెూమియో ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన



**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ప్రభుత్వం-ఆయుష్ శాఖ ప్రభుత్వము హెూమియో వైద్యశాల నిర్మాణానికి 30 లక్షల రూపాయలు మంజూరు కావడంతో శుక్రవారం వైద్య శాఖ అధికారులు గ్రామస్తులు నాయకులు డాక్టర్లు భూమి పూజ చేసి హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి డి కుమార్ బాబు ,డి ఈగని రాజు ఏఈ నితీష్, కాంట్రాక్టర్ దుర్గారావు,డాక్టర్ రఫీ ఆ పర్వీన్ షేక్, వంగపండు శ్రీనివాసరావు, గ్రామస్తులు పెద్దలు తూ త లక్ష్మణరావు , బొప్పన అంజయ్య, బొంతు వెంకటేశ్వరరావు , మెరుగు సుందర్రావు ,కొత్తపల్లి రజిని శ్రీనివాస్, మేక వసంతరావు మోటేపల్లి రామకృష్ణ సింగవరపు హరీష్ ,కోరుకొండ సురేష్ గుప్తా, కరుటూరి గంగాధర్ ప్రసాద్ ,జాదం నరేష్ కోలా కిషోర్ తదితరులు గ్రామస్తులు నాయకులు పెద్దలు పాల్గొని హాస్పటల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది.

## జనసేన కార్యాలయంలో ప్రజా దర్బార్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు హాజరై తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు.అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అనేక సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు.తక్షణ పరిష్కారం సాధ్యం కాని సమస్యలపై సంబంధిత పై అధికారులకు వెంటనే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించేలా స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, మొగల్తూరు సొసైటీ అధ్యక్షులు నిప్పులేటి తారక రామారావు ఏఎంసి వైస్ చైర్మన్ దేశనీడి గంగాధర్, కౌన్సిలర్లు తోట అరుణ, బొమ్మిడి సూర్యకుమారి, కృష్ణమూర్తి,కొప్పాడ కృష్ణవేణి, భారతి సురేష్ జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రామ చంద్రలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం శ్రీ రామచంద్ర విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాసంస్థల చైర్మన్ బీవీ కృష్ణారావు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు మన సంస్కృతిక సంప్రదాయాలకు నిలువుటద్దం అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో సంప్రదాయ వస్త్రాలతో చిన్నారులు పాల్గొని సంస్కృతి సంప్రదాయాల విశిష్టతను తెలిపారు.కోలాటం, నృత్య ప్రదర్శన, విచిత్ర వేషధారణ, పతంగులు ఎగరవేయడం వంటి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వివిఎస్ జగదీష్ కుమార్, అకాడమిక్, ప్రైమరీ ,హై స్కూల్ ఇన్చార్జులు ఉమా రాధిక, హిమబిందు,జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాల్ బోస్, సూర్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.